విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 21 ఏప్రిల్ 2024 8పేజీలు

'ఇండియా' కూటమిని

గెలిపించుకుందాం

– సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ పిలుపు

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో 'ఇండియా' కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పిలుపునిచ్చారు.

వివరాలు మెయిన్‌లో

అట్టహాసంగా

సీపీఐ అభ్యర్థి మురళి నామినేషన్

వేలాదిగా హాజరైన 'ఇండియా' కూటమి నేతలు

విశాలాంధ్ర–తిరుపతి:

'ఇండియా' కూటమి అభ్యర్థి, భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి నామినేషన్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. మురళి నామినేషన్ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, వీసీకే పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చారు. తిరుపతి నగరం బైరాగపట్టెడ పార్కు వద్ద నుంచి ఈ ప్రదర్శన ప్రారంభమైంది. ఎయిర్ బైపాస్ గుండా అన్నమయ్య కూడలి వరకు ఈ ప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి.

2లో

సి.పి.ఐ. పార్టీ అభ్యర్థిగా 167-తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్‌కి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న పి. మురళి

తిరుపతి జిల్లాలో

మూడో రోజు 20 నామినేషన్లు

పార్లమెంటుకు 3.... అసెంబ్లీకి 17

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి జిల్లాలో మూడవ రోజైన శనివారం 20మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ముగ్గురు పార్లమెంటుకు దాఖలు చేయగా... 17మంది శాసనసభకు నామినేషన్లు సమర్పించారు. తిరుపతి పార్లమెంటుకు సంబంధించి వీసీ నగవీన్ గుప్త వెలగపల్లి (స్వతంత్ర), వీసీ నవీన్ గుప్త వెలగపల్లి (బీజేపీ) రెండు రకాలుగా నామినేషన్లు వేశారు. ఇక విశ్రాంత న్యాయమూర్తి పెనుమూరు గుర్రప్ప (బీఎస్పీ) నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ స్థానాల విషయానికి వస్తే... గూడూరుకు అన్నెం మల్లిఖార్జున్ (బీఎస్పీ)... సూళ్లూరుపేటకు బురకల లీలా మోహన్ (స్వతంత్ర)... చంద్రగిరికి సి.శ్రీచరణ్ (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. తిరుపతి శాసనసభకు 'ఇండియా' కూటమి అభ్యర్థిగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎం.నీలకంఠ (జై హిందుస్థాన్), ఆర్,కృష్ణ చైతన్య (స్వతంత్ర), పెంచల ప్రసాద్ వాసు (స్వతంత్ర), కె.భార్గవ్ (స్వతంత్ర), పాపిరెడ్డిగారి సోమశేఖర్ రెడ్డి (స్వతంత్ర), సోదిశెట్టి నరేష్ (స్వతంత్ర), నెల్లేపల్లి బెనర్జీ (స్వతంత్ర), పి.సాయిప్రసన్న కుమార్ (స్వతంత్ర)అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. శ్రీకాళహస్తికి తీగల భాస్కర్ (స్వతంత్ర), బియ్యపు శ్రీవాణి (వైసీపీ), బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ), పోతుగుంట రాజేష్ నాయుడు (కాంగ్రెస్) నామినేషన్లు సమర్పించారు. ఇక సత్యవేడులో మాజీ ఎమ్మెల్యే హేమలత (టీడీపీ) నామినేషన్ దాఖలు చేశారు. మూడో రోజున వెంకటగిరిలో ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు.



పేదరికంలేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే

జీవితాశయం

తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే

సీఎం పదవి నాకు బాధ్యత..

జగన్ దోపిడీకి లైసెన్స్

రాష్ట్రంలో మద్యం, సిలికా, ఖనిజ దోపిడీ మాఫియా

- జగన్‌పై విరుచుకు పడ్డ చంద్రబాబు

పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే జీవిత ఆశయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సీఆర్. రెడ్డి కల్యాణ మండపం ప్రాంగణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో సృష్టిస్తున్న సంపదతో జగన్మోహన్ రెడ్డి, కొంతమంది మాత్రమే కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు.

వివరాలు మెయిన్‌లో, జిల్లా 7లో

సీపీఐ అభ్యర్థి మురళి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి) ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, తిరుపతి, చిత్తూరు కళాకారులు గుర్రప్ప, నాగరాజు, కాలయ్య, సూరి తదితరులు ఆలపించిన విప్లవ గేయాలు..ఆట పాట నగర ప్రజలను ఆకట్టుకుంది. వాయిద్యాలు వాయిస్తూ... పూలు చల్లుతూ, బాణసంచాలు పేల్చుతూ జరుగుతున్న ప్రదర్శన చూడటానికి తిరుపతి నగర వాసులకు రెండు కళ్లు చాలలేదు. ఈ ప్రదర్శనలో ప్రజలను ఉద్దేశించి సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాగంటి గోపాల్ రెడ్డి ప్రసగించారు. కష్టజీవుల తలలో నాలుకగా ఉంటూ... నిత్యం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే పి.మురళిని గెలిపించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కనీసం తిరుపతి వీధుల గురించి తెలియని వారు కావాలో... శ్రమజీవుల పక్షాన నిలబడే 'ఇండియా' కూటమి అభ్యర్థి మురళి కావాలో తిరుపతి వాసులే నిర్ణయించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైసీపీ ఏ పార్టీకి ఓటు వేసినా... మోదీకి ఓటు వేసినట్లేనన్నారు. 'ఇండియా' కూటమి అభ్యర్థులను గెలిపించుకుని ఏపీ భవిష్యత్తు బాగు చేసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి చేపట్టిన ప్రదర్శన అన్నమయ్య కూడలి వరకు సాగింది. అనంతరం సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాగంటి గోపాల్ రెడ్డి, సీపీఎం నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డితో కలసి 'ఇండియా' కూటమి అభ్యర్థి పి. మురళి తిరుపతి అర్బన్ తహసీల్దారు కార్యాలయం వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి. హరినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, రామచంద్రయ్య, చిన్ని రాజ్, సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, బండి చలపతి, నదియా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి జనార్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, కోదండ, దాసరి చంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, కందారపు మురళి, నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జయచంద్ర, సాయి లక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

- రిటర్నింగ్ అధికారి మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 18 వ తేదీన వైస్సార్సీపీ పార్టీ వారు నామినేషన్లు వేయు ర్యాలీ సందర్భముగా ఎన్నికల కమిషన్ వారి నియమము లను ఉల్లంఘించి బాణాసంచా ను కాల్చిన ముగ్గురు వ్యక్తులు పై పలమనేరు పోలీసు వారు సెక్షన్ 341, 188, మరియు 286 ల పై ఎఫ్ ఐ ఆర్ నెంబర్ . 108/2024 మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయు చున్నారు. కావున అందరూ రాజకీయ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనలకు లోబడి నడుచుకో వలసినదిగా పలమనేరు రిటర్నింగ్ అధికారి మనోజ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గాపద్మిని

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు డి.కె.పల్లి కాలనీ నందు ఎన్నికల ప్రచారం ను కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఇంచార్జ, శాసనమండలి సభ్యులు భరత్ సతీమణి దుర్గపద్మిని నిర్వహించారు. ఆమె కాలనీ ప్రజలతో మమేకం అయ్యి మీకు అండగా ఉంటామని, ఎం కష్టం వచ్చినా సరే మీ బిడ్డ భరత్ వున్నారని, మా భర్త భరత్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ డా. సుధీర్, కౌన్సిలర్ జగన్, విజయ్ లు , పార్టీ నాయకులు చందు, అజయ్ , కార్యకర్తలు , అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

బీసీవై పార్టీలో చేరిన పలువురు మైనార్టీ సభ్యులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని రహమత్ నగర్ కు చెందిన మైనార్టీ సభ్యులు మున్నా మహమ్మద్ బాబూలాల్ రహీం వెంకట్రా అన్మయ్య మహబూబ్ బాషా మరి కొంతమంది శనివారం రోజున బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రా యాదవ్ ఆధ్వర్యంలో బీసీవై పార్టీలో చేరడం జరిగింది రామచంద్రా యాదవ్ వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రౌడీయిజం గుండాయిజం కబ్జాలు దుర్మార్గాలు అక్రమ కేసులు దౌర్జన్యం చూసి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీసీవై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారు అన్నారు నియోజవర్గంలో ఉన్న దౌర్జన్యాలను రౌడీయిజాన్ని తరిమి కొట్టడానికి ప్రజలంతా బిసివై పార్టీలో చేరడానికి ముందుకు రావాలని ప్రశాంతంగా జీవించాలంటే బిసివై పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి 74వ జన్మదిన వేడుకలు శనివారం గుడిపాల అన్నా క్యాంటీన్ వద్ద తెదేపా మండల అధ్యక్షుడు చలిచీమల సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టిడిపి శ్రేణులు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఆయన నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అన్నం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నకేశవ నాయుడు, మండల ఉప అధ్యక్షుడు అనిల్ చౌదరి, బాలాజీ నాయుడు, పీటర్, నాగరాజు, శేఖర్ నాయుడు, ప్రతాప్ నాయుడు, షణ్ముగం, కార్య దర్శి కిట్టు, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, పార్టీ కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు స్వామిదాస్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ సతీమణి శాంతి రెడ్డి పాల్గొని భారీ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్ర సృష్టికర్త ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు జీవించాలని ఆ దైవ దేవుడైన కలియుగ వెంకటేశ్వర స్వామి కోరి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరాజుల నాయుడు జయరామ్ రెడ్డి తుకారం రెడ్డి మాధవ యాదవ్ వెంకటేష్ యాదవ్ శ్రీనివాసులు మైకేల్ మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలము ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- విజయ్ కుమార్ నాయుడు

విశాలాంధ్ర- ఓజిలి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్ డి ఏ ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాన్ని ప్రవేశ పెట్టారని మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు మండల టిడిపి కార్యాలయం నందు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా జరిపి కేక్ కట్ చేసి హ్యాపీ బర్డే తెలియజేస్తూ 2024 రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు విజయ్ కుమార్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ఎద్దుల ధనంజయ రెడ్డి, సతీష్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు రెడ్డి, కోటి పలువురు టిడిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో జోష్ పెంతున్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ తో పాటు బందార్ల పల్లి పంచాయతీ కి చెందిన, గెర్నపల్లి లింగాపురం, తదితర గ్రామాల్లో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం ల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి తిరుగుతూ మా నమ్మకం నువ్వే జగనన్న నినాదంతో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను వివరిస్తూ చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంఎల్సీ భరత్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు రానున్న శాసనసభ ఎన్నికల్లో భరత్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్ష్యులు కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, ఎంపీటీసీ తజమ్ముల్ పాషా, వైస్ సర్పంచ్ ఏజాజ్, తన్వీద్ బాషా, అబ్దుల్ ఘనీ, నయాజ్, రషీద్, యశ్వంత్ రెడ్డి కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

టిడిపి నేతకు సన్మానం

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంపికైన సురేంద్ర కుమార్ లాయర్ నీ టి ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షుడు రావిళ్ళ మాధవ నాయుడు, పార్లమెంట్ టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధిల జీవరత్నం, నగిరి మోహన్ బాబు, తూగుండ్రం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, చిత్తూరు పార్టీ కార్యాల యంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికైన సురేంద్ర కుమార్ కు సాల్వ కప్పి సన్మానం చేశారు.

ప్రచారంలో దూసుకు పోతున్న తెలుగుదేశం

విశాలాంధ్ర - చిత్తూరు : చౌడేపల్లి మండలం లోని బాలసముద్రం గ్రామపంచాయతీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రచారంలో భాగంగా పుంగనూరు నియోజక వర్గం లో తెలుగుదేశం పార్టికి ఒక అవకాశం ఇవ్వాలని బాలసముద్రం గ్రామపంచాయతీ లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తేజస్ రాజు మాట్లాడుతూ గతం లో పుంగనూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టి కి కంచుకోటలా ఉండేదని,మరలా మనం అటువంటి పూర్వవైభవం తీసుకొని రావాలంటే మనం అందరం తెలుగుదేశం పార్టి ని ఆదరించాల ని,ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు అసంబ్లీ నుండి ఉమ్మడి తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టి అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు.అసంబ్లీ ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీముఖ్యమంత్రి ,భారతీయ జనతా పార్టి ,తెలుగుదేశం,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బరి లో ఉన్నారు కాబట్టి పార్లమెంట్ ఓటును తామరపువ్వు పై వేయాలని ఆయన అన్నారు.రాష్ట్రం లో తెలుగుదేశం,కేంద్రం లో భారతీయ జనతా పార్టి అధికారం లోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కదిరప్ప, ప్రదీప్ రాజు,అనీల్ కె.శ్యామరాజు,గిరిరాజు,కుమార్ రాజు,చెంగమరాజు, ఆది,శివ,జగదీష్, బి.జే.పి.జనసేన,తె.దే.పా కార్యకర్తలు,చుక్కావారిపల్లి యువత పాల్గొన్నారు.

సిపిఐ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న వెంకటగిరి నాయకులు

విశాలాంధ్ర- వెంకటగిరి: తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పి మురళి నామినేషన్ వేసే ప్రక్రియలో భాగంగా ఎర్రజెండా బిడ్డలు ఎండని సైతం లెక్కచేయకుండా కామ్రేడ్లు భారీ ర్యాలీని పట్టణంలోని బైరాగి పట్టెడ సిపి ఐ ఆఫీస్ నుండి అన్నమయ్య సర్కిల్ వరకు భారీ ర్యాలీగా ఎర్రదండు కదిలింది దీనికి మద్దతుగా వెంకటగిరి నుండి సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి అయిన పి బాలకృష్ణ వెంకటగిరి టౌన్ సెక్ర టరీ శివ మునీంద్ర కచేపల్లి అంకయ్య ఏ ఐ వై ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి జై కృష్ణ బండికుమార్ వాటం నేడు రాజు తదితరులు తిరుపతి నామినేషన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి ప్రదాత అని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో శనివారం టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యం లో చంద్ర బాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. మొదట చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... దేశంలో విజన్ ఉన్న రాజకీయ నేతల్లో చంద్రబాబు ముందు వరుసలో ఉంటారన్నారు. అలాంటి నేత రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. హైదరాబాదు నేడు ఇంత అభివృద్ధి చెందడానికి చంద్రబాబు కృషేనని ఆమె చెప్పారు. చంద్ర బాబును ముఖ్యమంత్రి చేస్తే ఏపీని కూడా హైదరాబాదులో అభివృద్ధి చేస్తారన్నారు. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు శనివారం తొట్టంబేడు మండలం ఇలాగనూరులో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. చంద్రబాబుకు ప్రజల దీవెనలు మెండుగా ఉన్నాయ న్నారు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు మాట్లాడు తూ... చంద్రబాబునాయుడు పేదల ఆశాజ్యోతి అన్నారు. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు అని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలుపించుకుంటామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపి ంచగల నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, రాంబట్లపల్లి భాస్కర్ నాయుడు, తిరుపతి తెలుగు యువత అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు రత్నయ్య, మునిరత్నం. వట్టికుండల జనార్దన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, హరి, మహేష్, తాతయ్య, జనార్ధన్‌రెడ్డి,రాజగోపాల్,బాలకృష్ణ,సుశేఖర్‌నాయిడు పాల్గొన్నారు.

పేటలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒక నామినేషన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బురకాల లీల మోహన్ నామినేషన్ను శనివారం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చంద్రమునికి నామినేషన్ పత్రాలని అందజేశారు. ఈ సందర్భంగా లీల మోహన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పేట నియోజకవర్గ ప్రజలందరూ తనని ఆదరించి ఓటు వేసి సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

ఘనంగా చంద్రబాబు జన్మదినం

విశాలాంధ్ర - వెంకటగిరి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు వెంకటగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఈ ప్రాంత అభివృద్ధికి కావలసిన నిధులను విధులను అమలు పరుస్తూ ఈ సీటును గెలిచి ఆయనకు బహుమతిగా ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు గంగా ధరం,, బీరం రాజేశ్వరరావు పూలుకులు రాజేశ్వరరావు, తాండవ చం ద్రారెడ్డి, చల్ల మల్లికార్జున, గంగరాజు, బిజెపి నాయకులు రమణయ్య, జనసేన నాయకులు తోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పోతుగుంట రాజేష్ నాయుడు నామినేషన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'ఇండియా' కూటమి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు శనివారం ఎలాంటి ఆర్భాటం లేకుండా నామినేషన్ దాఖలు చేశారు. శ్రీకాళహస్తి రిటర్నిం గ్ అధికారి రవిశంకర్ రెడ్డికి ఈయన తన నామినేషన్ అందజేశారు. ఈయన వెంట సీపీఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య తదితరులు ఉన్నారు. కాగా పోతుగుంట రాజేష్ నాయుడు ఈ నెల 23వ తేదీ మంగళవారం మరోసారి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

అభివృద్ధి సంక్షేమానికే పెద్ద పీట

చిత్తూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు

- చిత్తూరు పార్లమెంట్ టిడిపి మేనిఫెస్టో విడుదల

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు పార్లమెంట్ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మేనిఫెస్టో రూపొందించినట్లు చిత్తూర్ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు తెలిపారు. శనివారం చిత్తూర్ లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, చిత్తూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి ప్రసాద్ రావు చిత్తూర్ అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఎస్ మనోహర్ ఇతర నేతలు కార్యకర్తలు సమక్షంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిత్తూరు పార్లమెంట్ టిడిపి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఈ మేనిఫెస్టోను రూపొందిం చమన్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కారానికి చొరవ చూడడం జరుగుతుంది అని, ఆగే రైల్వే సమస్యలతో పాటు కేంద్రానికి సంబంధించి పలు సంస్థలను తీసుకొచ్చే విధంగా రైతుల సంక్షేమం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ మేనిఫెస్టోను రూపొందించమన్నారు. ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపిస్తే ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, కాజుర్ బాలాజీ కటారి హేమలత ,వైవి రాజేశ్వరి, తదితర టిడిపి నేతలు కార్యకర్తలతో పాటు బిజెపి జనసేన నేతల కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలలో చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- తిరుపతి: తిరుమలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను శనివారం అఖిలాండడం వద్ద కొబ్బరికాయలు కొట్టి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీవారిని మానసారో కోరుకున్నట్లు వివరించారు. శ్రీవారి అఖిలాండడం వద్ద 750 కొబ్బరికాయలు కొట్టి 7,50 కేజీల కర్పూరం వెలిగించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీవీ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్సీవీ నాయుడు స్వగృహంలో ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. చంద్రబాబునాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ... అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించి... పుట్టినరోజు కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీవీ దిలీప్, నారాయణ యాదవ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ,జనసేనలో చేరిన గంగవరం వైకాపా నేతలు

విశాలాంధ్ర - గంగవరం : మండలానికి చెందిన పలువురు వైకాపా నేతలు శనివారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి, జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆమేరకు గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర గౌడ్ ఆధ్వర్యంలో కలగటూరు పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో వైకాపా నేతలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. పార్టీలో చేరిన వారిలో కలగటూరు పంచాయతీకి చెందిన ఎన్. వెంకటేష్, మధు,భాస్కర్, లక్ష్మీనారాయణ, దొరబాబు, మారుతి, లోకేష్,హరీష్, నాగరాజు,భాను ప్రకాష్, జావీద్ బాష, దౌలత్ భాష, బావాజాన్, బాలాజీ రెడ్డి, నాగరాజ రెడ్డి, జయశంకర్, వి.నాగరాజు, సురేష్ లు ఉన్నారు. పలువురు యువత జనసేనలో చేరికఅదేవిధంగా జనసేన నియోజకవర్గ నాయకులు దిలీప్ ఆధ్వర్యంలో పలువురు యువత జనసేన పార్టీలో చేరగా మాజీ మంత్రి వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారిలో మనోజ్, మహేష్, చలపతి,మనోహర్, రెడ్డప్ప, శివమణి, రాజకుమార్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ శివా రెడ్డి, సర్దార్ భాష, రాజేందర్ రెడ్డి, పరమశివ, లక్ష్మీనారాయణ, షబ్బీర్, మహేష్ తదితరులున్నారు.మిట్టూరు వాసులు టిడిపిలో చేరికలింగవరం మండలం కల్లుపల్లి పంచాయతీ లోని మిట్టూరుకు చెందిన పలువురు వైకాపా నుంచి టిడిపిలో శనివారం చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి సమక్షంలో వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన సుధా, సుమా,మురళి,వినోద్, తేజు,చిన్నబ్బ, పెద్దబ్బ, లక్ష్మయ్య, వెంకటప్ప, టి.వినోద్ త్యాగరాజు,విశ్వనాథ్ ,అజయ్ లు చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, నాయకులు సురేష్ చౌదరి, రామ్మోహన్ నాయుడు,సతీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, మురగయ్యతదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి ఈనెల 22వ తేదీన నామినేషన్ దాఖలు చేయానుండడంతో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ రావడం జరుగుతుందని అందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు బిజెపి నాయకులు అభిమానులు స్వచ్ఛందంగా ప్రజలు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మైనార్టీ నాయ కులు సయ్యద్ సుహేల్ భాష సద్దాం హుస్సేన్ పోలీస్ గిరి పిలుపునివ్వడం జరిగింది.

రాష్ట్రానికి కాబోయే సీఎం చంద్రబాబు

- కేక్‌ను కట్‌చేసిన డాక్టర్ థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆంధ్రప్రదేశ్కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం కార్వేటినగరం టిడిపి కార్యాలయంలో డాక్టర్ థామస్ దంపతులు, జనసేన ఇన్చార్జ్ పొన్న యుగంధర్ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో కేకను కట్ చేశారు. వారు మాట్లాడుతూ 20 24 లో జరిగే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ఎన్నుకోవడం ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి అభ్యర్థులే మెజార్టీ స్థానాల్లో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు తప్ప అబివృద్ధి శూన్యం అన్నారు. అనంతరం కార్యకర్తలు చంద్రబాబు నాయుడు వర్ధిల్లాలి, డాక్టర్ థామస్ వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక ర్తలకు ఆప్యాయంగా పలకరిస్తూ కేకును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్రెడ్డి, జిల్లా రైతు సంఘం

అధ్యక్షులు నాగేశ్వర రాజు, జిల్లా మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, టిడిపి నాయకులు పరంధాం, దామునిధి, ఈశ్వర్, ధనుంజయ రాజు, సోమశేఖర్ యాదవ్, కే ప్రసాద్, వెంకట కృష్ణ ప్రసాద్, కుప్పారెడ్డి, చంద్రమోహన్, చంద్ర మౌళి రెడ్డి, రాము, చంగల్ రాయులు, కేశవులు, జయచంద్ర, హేమంత్ రెడ్డి, జగన్నాథంపొద్దుటూరు రాజా,, బిజెపి నాయకుడు రాజశేఖర్, జనసేన నాయకులు రాఘవ, శోభన్ బాబు, రూప్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలంలోని మిట్టూరు సమావేశ మందిరంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అభిమానుల నడుమ భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం తిరుమలరెడ్డి మీడియాతో మాట్లాడుతూ విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నారా చంద్రబాబు నాయుడు 75వ పడిలోకి అడుగెడుతున్న నిత్య యువనుడని 46 ఏళ్ల పాటు ప్రజాసేవలో తరించిన ధన్యుడని తెలుగువారికి రేపటి వెలుగు చూపిన ప్రకాషకుడని తెలుగు జాతి ఆత్మవిశ్వాస ప్రతిష్టాపకుడని స్వర్గీయ ఎన్టీఆర్ ఆసియా సాధనకు కంకణ భక్తుడై జాతీయ రాజకీయ యువనికపై తెలుగువారి ప్రభావాన్ని చాటిన తురందరుడు చంద్రబాబు అన్నారు పేదల సంక్షేమం ప్రజల సమగ్ర అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించిన వికాస్కుడు ప్రజల వద్దకే పాలన శ్రీకారం చుట్టిన ఆధ్యుడు చంద్రబాబుని కొనియాడారుమండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, నాయకులు రావిళ్ళ గిరిబాబు, ఉమాపతి నాయుడు,ఆరి లీలా మోహన్, కొట్టే నరసింహా రెడ్డి, జెడి.జగన్, మధుసూదన్ రెడ్డి,డిల్లీనాథ్ రెడ్డి,కొల్లం గుంట ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు,సాయి ప్రసాద్ రెడ్డి,డి హరిప్రసాద్, ఓ మునెయ్య,జీవరత్నం,దినేష్ రెడ్డి, బిజెపి కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి, బిజెపి నాయకులు శంకర్ రెడ్డి,దామినేటి శివ కుమార్, శేషాద్రి, సుబ్రహ్మణ్యం యాదవ్, చంద్రబాబు యాదవ్, భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

వెంకటగిరిని అభివృద్ధి చేసి చూపిస్తా...

- రామ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి: తిరుపతిజిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి మున్సిపాలిటీలో 1,2వార్డు లో రోడ్ షో లో పాల్గొని వీధి వీధి తిరుగుతూ ప్రజలను మర్యాదపూర్వక కలుస్తూ వారితో మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది నేనేనని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఈ ఐదు సంవత్సరాలు చూపిస్తానని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గం నుండి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి రాజ్యలక్ష్మి మ్మ ఎ విధంగా ఆదరించి ఆశీర్వదించినారో అదేవిధంగా నన్ను కూడా ఆశీర్వదించాలని ప్రజలు కోరారు. జనార్ధన్ రెడ్డి, రాజలక్ష్మమ్మ వెంకటగిరి నియోజకవర్గం లో ఎంత అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసు కానీ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే రామకృష్ణ ఏమి అభివృద్ధి చేశారని అడిగారు వారి తర్వాత వచ్చిన ఆనం రామనారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున గెలిచి మంత్రి పదవి ఇవ్వలేదని అదే పార్టీని విమర్శించడం అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం చేసి నేరని తెలిసి మన ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారు తొలగించి వారు స్థానంలో నన్ను సమన్వయకర్తగా పంపించారని చెప్పారు. వచ్చిన ఒక సంవత్సరంలోనే నాకు సాధ్యమైన అభివృద్ధి పనులన్నీచేసినానని చెప్పారు. దానిలో భాగంగానే ప్రతి సచివాలయానికి 50 లక్షలు తీసుకువచ్చానని చెప్పారు. గడప గడప తిరిగినప్పుడు వారి సమస్యలు చూశాను విన్నాను అని వాటిలో సాధ్యమైనంత వరకు వారి సమస్యలను పరిష్కారం చేశానని, సాధ్యం కానీ పనులును పై స్థాయికి తీసుకొని వెళ్లి వాటిని కూడా పరిష్కారం చేశానన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ కండక్టర్ మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పెళ్లకూరు మండలం చెంబేడు క్రాస్ రోడ్ వద్ద పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె. ముని కుమారి (48) మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలి భర్త సుందరరామయ్య శ్రీకాళహస్తీశ్వరాలయంలో విధులు నిర్వహిస్తు న్నాడు. భార్యాభర్తలు ఇద్దరూ విధులకు హాజరయ్యేందుకు నాయుడు పేట నుండి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో పెళ్లకూరు మండలం చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ముని కుమారి తారు రోడ్డుపై పడింది. ఆమె భర్త ఎడమవైపుకు గల మట్టిలో పడిపోయాడు. వెనకవైపు వస్తున్న లారీ మునికుమారి పైనుండి దూసుకెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మృతురాలు భర్తకు కాలు విరగడంతో స్థానికుల స్పందించి 108 వాహనంలో శ్రీకాళహస్తిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. సంఘటనపై పెళ్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అట్టహాసంగా బియ్యపు మధు నామినేషన్

- బావతో కలిసొచ్చిన సామాను శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డి నామినేషన్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. ఆయన బావమరిది సామాను శ్రీధర్ రెడ్డి విభేదాలు వీడి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బియ్యపు మధు ముందుగా శ్రీరామనగర్ కాలనీలోని విజయ గణపతి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం బీపీ అగ్రహారం వరకు అభిమానులతో కలసి కాలినడకన వచ్చారు. అక్కడ వాహనంలోకి ఎక్కారు. రామసేతు, సూపర్ బజారు కూడలి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారువీధి, సన్నిధివీధిలో అభిమానులతో కలసి ఆయన ప్రదర్శనలో పాల్గొన్నారు. సన్నిధివీధి నుంచి బియ్యపు మధు ఓ స్కూటీలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును వెనుక కూర్చోబెట్టుకుని తానే స్వయంగా నడుపుకుంటూ రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, అంజూరు శ్రీనివాసులతో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అంతకంటే ముందు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి వైసీపీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసిన అనంతరం ఆర్వో కార్యాలయం బయట బియ్యపు మధు మీడియాతో మాట్లాడారు. నేనెప్పుడూ లోకల్ అని... ఆయన ఎప్పుడూ నాన్ లోకలే అంటూ బొజ్జల సుధీర్ రెడ్డి పై విమర్శలు చేశారు. మనకు ప్రాణం మీదకొస్తే సమీపంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లి ప్రాణాలు కాపాడుకుంటామని... అలా కాదని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పోతే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనంటూ సుధీర్ రెడ్డినని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అన్నా అంటే ఉన్నాననే తాను కావాలో...లేకుంటే ఏం కావాలన్నా హైదరాబాద్ కు రండి అని చెప్పే సుధీర్ రెడ్డి కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి లాగా తనకు గోవాలో ఇల్లు లేదని... తాను శ్రీకాళహస్తిలోనే ఉంటున్నానని... ఇక్కడే తన జీవితమని స్పష్టం చేశారు. తన నామినేషన్ కు వచ్చిన జనసంఖ్యను చూస్తే గత ఎన్నికల్లో నా మెజారిటీ గుర్తుకు వచ్చిందని... ఈ ఎన్నికల్లో అంతకుమించి మెజారిటీని నియోజక వర్గ ప్రజలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నవరత్నాలతో పేదల బతుకుల్లో నవ్వులు పూయించిన జగన్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గురుమూర్తిని, మధును గెలిపించాలని కోరారు. బియ్యపు మధుతో కలిసొచ్చిన ఎస్ఎస్ఆర్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు ప్రక్రియలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. ఇన్నాళ్లు ఎడముఖం పెడ ముఖంగా ఉన్న ఆయన బావమరది సామాను శ్రీధర్ రెడ్డి అనూహ్యంగా అక్క, బావ వద్దకు వచ్చారు. మొదట అక్క శ్రీవాణిరెడ్డి, బావ బియ్యపు మధుతో కలసి పూజల్లో పాల్గొన్నారు. వారిద్దరి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తన అక్క, బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డితో కలిసి శ్రీకాళహస్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద తన అనుచరగణంతో సందడి చేశారు. అంతేనా... అక్కడితో ఆగకుండా అక్కను తీసుకొని నేరుగా ఆర్వో కార్యాలయానికి వెళ్లి శ్రీవాణి రెడ్డి వద్ద నామినేషన్ దాఖలు చేయించారు. ఇన్నాళ్లు బియ్యపు మధుసూదన్ రెడ్డి, సామాను శ్రీధర్ రెడ్డి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థితులు ఉండేవి. అయితే బావ నామినేషన్ వేళ విభేదాలన్నింటినీ పక్కన పెట్టి ఎస్ఎస్ఆర్ తన అక్కతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద కనిపించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఎవరు ఎన్ని చెప్పినా... బావ, బావ మరదుల మధ్య బంధం ఎటు పోతుందని చెవులు కొరుక్కుంటూ కొందరు ముక్కున వేలేసుకున్నారు.

మూడో రోజు టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత నామినేషన్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ స్థానానికి మూడో రోజు శనివారం టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత తమ నామినేషన్ను దాఖలు చేశారు.సత్యవేడు తహసిల్దార్ కార్యాల యంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత టిడిపి పార్టీ తరపున తమ నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు,సహాయక ఎన్నికల అధికారి రామాంజనే యులుకు సమర్పించారు.శనివారం మధ్యా హ్నం రెండు గంటల సమయంలో హేమలతతో పాటు గోవింద్ చౌదరి,తిరుపతి, అడ్వకేట్ శివానందంతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.అయితే టిడిపి పార్టీ తరపున నామినేషన్ను దాఖలు చేసినట్టు హేమలత రిటర్నింగ్ అధికారికి ఇచ్చిన అఫిడవిట్లో పేర్కొన్నారు.కానీ ఇదివరకే రాష్ట్ర టిడిపి హైకమాండ్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూ లం పేరును ప్రకటించడంతో ఆయన శుక్రవా రం నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగింది .కాగా హేమలత పేరును ఎల్లంపాటి చలపతి ప్రతిపాదించారు.కాగా నామినేషన్ దాఖలు చేసిన హేమలత సత్యవేడు పట్టణం రాంనగర్ కాలనీలో నివసిస్తున్నారు. ఆంధ్రయూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్ చదువుకున్నట్టు అఫిడవిట్లో పేర్కొన్నారు.

వీరపాండ్య కట్ట బొమ్మన వ్యాపార సంఘంతో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర-వెంకటగిరి: శ్రీ వీర బాండ్య కట్ట బొమ్మ వ్యాపారి సం ఘం వారు 16 వార్డు లో భలుమూరు వీధి లో సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా.. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి రాజాసాయి కృష్ణ యచంద్ర , డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం నుంచి వ్యాపార నిమిత్తం వెంకటగిరి కి విచ్చేసి స్థిరపడిన వారి అందరికీ మీరు అడిగినట్లుగానే మీరందరూ ఒకే దగ్గర వ్యాపారం చేసుకోవడానికి సరైన స్థలమును కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. వెంకటగిరి నియోజవర్గానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది నేనేనని మీరందరూ నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.సాయి కృష్ణ యచంద్ర డాక్టర్ మస్తాన్ యాదవ్ , మాట్లాడుతూ మన వెంకటగిరి నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది మన రామన్నని మీరందరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అందరిని అర్థం చేసుకొని మీకు నచ్చిన విధంగా పరిపాల సాగిస్తారని చెప్పారు

పది నిమిషాల్లో మండల మీట్ ముగింపు

విశాలాంధ్ర-సత్యవేడు:ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల తిరుపతి జిల్లా సత్యవేడు మండల సర్వసభ్య సమావేశం ప్రారం భమైన పది నిమిషాల్లో ముగిసింది.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి హాజరయ్యారు. అయితే ఎన్నికల కోడ్ ఆమలలో ఉండటం వల్ల ఎలాంటి తీర్మా నాలకు అవకాశం లేకపోవడంతో సమస్యలపై చర్చ జరగలేదు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవి తీవ్రతరం కావడంతో మదంబేడు, వానెల్లూరు పంచాయ తీలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తుతున్నట్టు ఎంపీపీ ప్రతిమ దృష్టికి తీసుకురావడం జరిగింది.దీంతో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సంబంధిత పంచాయతీ సెక్రటరీలు మాధవి, రజితలను ఆదేశించారు.ఈ సమావేశంలో పలువురు పంచాయతీ సెక్రటరీలు, ఎంపిటిసిసెల్వి,సర్పంచ్‌జయ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించండి

- చిలకావారికండ్రిగ వాసుల ధర్నా

విశాలాంధ్ర-తొట్టంబేడు: విద్యుత్ సమస్య పరిష్కరించాలని డిమాండు చేస్తూ శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శనివారం తొట్టంబేడు మండలం చిలకావారికండ్రిగ వాసులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యాలయం ఎదురుగా శ్రీకాళహస్తి- చెన్నై ప్రధాన రహదారిపై వారు బైఠాయించడంతో ఆ మార్గంలో సుమారు గంట పాటు స్తంభించి పోయింది. శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ రారాజు వచ్చి ఆందోళనకారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. అంతకు మునుపు ఆందోళనకారులు మాట్లాడుతూ... చిలకావారికండ్రిగలో సుమారు రెండు నెలలుగా లో-వోల్టేజి సమస్య ఉందన్నారు. ఈ కారణంగా తాగునీటికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంద న్నారు. రాత్రివేళలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తుండ టంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్య గురించి విద్యుత్ శాఖ అధికారులకు పలు పర్యాయాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ కారణంగానే ధర్నా చేయాల్సి వస్తోందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించకుంటే మళ్లీ ఆందోళనకుదిగాల్సివస్తుందని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలోపెద్దసంఖ్యలో చిలకావారికండ్రి గవాసులు పాల్గొన్నారు.

తిరుపతి పార్లమెంటు స్థానానికి బిఎస్పి అభ్యర్థిగా

రిటైర్డ్ జడ్జి గురప్ప నామినేషన్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి పార్లమెంటు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) అభ్యర్థిగా రిటైర్డ్ జడ్జి, ఆ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ పెనుమూరు గురప్ప శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు బిఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు పేరాల జయచంద్ర, తిరుపతి అసెంబ్లీ అధ్యక్షులు కె.వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు ఎం.నాగరాజ, మహేష్ వున్నారు. నామినేషన్ దాఖలు చేయానికి బయలుదేరే ముందు ఇంట్లో జ్యోతిబాపూలే, అంబేద్కర్, కాన్షీరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురప్ప మాట్లాడుతూ... మహాత్మాపూలే, అంబేద్కర్, కాన్షీరామ్ ఆశయాల స్ఫూర్తిగా బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా బిఎస్పి పని చేస్తున్నదన్నారు. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలవారు, మైనారిటీలు వెన్నెముకగా కలిగిన బిఎస్పి ప్రతి ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్నదన్నారు. తిరుపతి పార్లమెంటు నియోజకర్గంలో బహుజన ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, అంబేద్కర్ సంఘాల మద్దతు తనకుందని గురప్ప చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తాను 1989లో ఇదే తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి బిఎస్పి అభ్యర్థిగా పోటీ చేశానని గుర్తుచేశారు. జడ్జిగా ఉద్యోగ విరమణ చేసిన తరువాత బిఎస్పిలో చేరి, బహుజన రాజకీయ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తున్నానని తెలిపారు. బిఎస్పి చిత్తూరు పార్లమెంటు స్థానం నుంచి టి.విజయ్ కుమార్, చిత్తూరు అసెంబ్లీ స్థానం నుంచి బి.లోకనాథం- పూతలపట్టు - కాణిపాకం నాగేశ్వరరావు, కుప్పం-గణేష్, పలమనేరు - ఎన్. శ్రీనివాసులు, గంగాధర నెల్లూరు - పి.భాస్కర్, నగరి - నాగూర్ బాబు, తిరుపతి పార్లమెంటు పరిధిలోని తిరుపతి అసెంబ్లీ స్థానానికి వేణుగోపాల్ రాజు, శ్రీకాళహస్తి -సురేంద్ర ముదిరాజ్, వెంకటగిరి - పేరాల జయచంద్రయ్య, సత్యవేడు - ధనంజయులు, గూడూరు -అన్నెం మల్లికార్జు, సూళ్లూరుపేట-టి.రమణయ్య, సర్వేపల్లి -జానికీ ప్రసాద్ బిఎస్పి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నట్లు గురప్ప వెల్లడిరచారు.

అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా

- నెలవల విజయ్ శ్రీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని రావులపాడు గ్రామం నందు నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేవీ నాయుడు, మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వేనేటి సతీష్ రెడ్డి, జనసేన పార్టీ సూళ్లూరుపేట ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల నరేందర్ రెడ్డి హాజరయ్యారు. నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ గతంలో మా నాన్న ఎమ్మెల్య,గా పనిచేసే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మీ పంచాయతీలో చేపట్టారు. మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి శాసనసభకు పంపిస్తే మీ పంచాయతీలో అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తాను అని నెలవల విజయ్ శ్రీ తెలియజేశారు. మీ బిడ్డగా నన్ను ఆదరించండి నియోజకవర్గం అభివృద్ధి బాటలో చేసి చూపిస్తానని విజయ్ శ్రీ తెలియజేశారు. బిజెపి ఎంపీ కమలంపై ఒక ఓటు వేసి పార్లమెంటుకు వరప్రసాదను పంపించాలని నెలవల విజయశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, గూడూరు ప్రభాతమ్మ, గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్, మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, పేరం రమేష్ నాయుడు, వట్టి కొండల శేఖర్ నాయుడు, ,నూతలపాటి ప్రసాద్ నాయుడు హరి నాయుడు, యుగంధర్,కందముడి శివకుమార్, రాధా నాయుడు,సిద్దు నాయుడు, వెంకటసుబ్బయ్య, వేలూరు రమణయ్య, మారాబత్తిన రామకృష్ణ, ప్రసాద్ రాజు, పరశురాం, మారాబత్తిన గురవయ్య, కే సురేష్, బిజెపి మురళి, నరసింహులు,ఆరూరు సుబ్రహ్మణ్యం,గణేష్‌మాజీఎంపీటీసీలు మాజీ సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభినయ్ రెడ్డికి ఆస్తులు ఎలా వచ్చాయ్?

ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపణ

విశాలాంధ్ర- తిరుపతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి ఆస్తులు ఆయన తండ్రి పదవుల్లో ఉండగా కొనుగోలు చేశారని ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి తన పదువులను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా ఆస్తులు సంపాదించారని చేసిన తమ ఆరోపణల కు అభినయ్ రెడ్డి ఎన్నికల అఫిడవిట్ సాక్ష్యమని వారు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో బిజెపి నేతలు అజయ్ కుమార్, వర ప్రసాద్, తెలుగుదేశం నాయకులు ఆముదాల తులసీ దాస్, కరాటే చంద్ర, జనసేన నేత ఆనంద్ లు మాట్లాడారు. బిజెపి నేత అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి వ్యాపారాలు చేయని అభినయ్ రెడ్డికి అన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిల పాలనలో తుడా, టీటీడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి పని చేసిన సమయంలో అభినయ్ రెడ్డి ఆస్తులు కొనుగోలు చేశారని ఆయన చెప్పారు. తండ్రి పదవిని అడ్డం పెట్టుకుని సొంత లాభం చూసుకున్న అభినయ్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని ఏం పట్టించుకుంటారని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం నాయకులు ఆముదాల తులసి మాట్లాడుతూ కమిషన్ల సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేసి సొంత అభివృద్ధిని తండ్రి, కొడుకులు చూసుకున్నారని విమర్శించారు. పటిష్టంగా ఉన్న మూడో సత్రాన్ని కూల్చి అరవై కోట్లు కరుణాకర్ రెడ్డి కమీషన్ పొందారని ఆయన ఆరోపించారు. తండ్రి టిటిడి ముంచితే కొడుకు మున్సిపాల్టీలో నీకంత...నాకు అంత అని ముంచారని ఆయన విమర్శించారు. సిద్ధం పేరుతో వస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులను రాజకీయ సమాధి చేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తులసీ దాస్ చెప్పారు. జనసేన నాయకులు ఆనంద్ మాట్లాడుతూ కొడకు కొన్న ఆస్తులకు రేట్లు పెంచుకోవడం కోసమే టిటిడి ఉద్యోగులకు పాదిరేడు అరణ్యం వద్ద ఇంటి స్థలాలు భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పించారని అన్నారు. ఐదేళ్లలో అభినయ్ రెడ్డి ఆస్తులు పెరిగాయే కాని నియోజకవర్గ అభివృద్ధి మాత్రం జరగలేదని ఆయన చెప్పారు.టిటిడి ఉద్యోగులకు ఎన్డీఏ కూటమి మద్ధతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నుంచి తిరుపతి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద్ లను గాజు గ్లాసు, కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఎన్డీఏ కూటమి నేతలు కోరారు.

జిల్లా కలెక్టరేట్‌లోని ఎంసిఎంసి కంట్రోల్ రూంను పరిశీలించిన ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లా కలెక్టరేట్ లోని ఎన్నికల ఎంసిఎంసి కంట్రోల్ రూం ను శుక్రవారం జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్లు విజి శేషాద్రి, మీను ఓల పరిశీలించారు.

పరిశీలనలో భాగంగా పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా, ప్రింట్ మీడియా నందు వస్తున్న ప్రకటనలను, పెయిడ్ న్యూస్ లను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అని ఆరా తీసి పలు సూచనలు చేశారు. మీడియా నోడల్ అధికారి మరియు ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ బాల కొండయ్య వివరిస్తూ పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని వివరించారు. వీటికి సంబందించిన రిపోర్టులను రోజువారీగా సంబంధిత ఆర్.ఓ, ఎక్స్పెండి చర్ నోడల్ అధికారి వారికి పంపుతున్నామని వివరించారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు సంబంధించి పెయిడ్ న్యూస్ ను పత్రికలలో, 24%శ%7 టెలివిజన్ లలో మరియు సోషల్ మీడియాలో పరిశీలించడం జరుగుతోందని, అభ్యర్థులకు సంబంధించి గుర్తించిన ప్రకటనల, పెయిడ్ న్యూస్ వ్యయాలను నిర్ధారిత రేట్ల ప్రకారం జమ చేసే విధంగా సంబందిత రిపోర్టులు పంపడం జరుగుతోందని తెలిపారు. అంతే కాకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి సంబంధిత ఎంసిసి అధికారులకు పంపడం జరుగుతోందని తెలిపారు. అభ్యర్థుల ప్రచారాలకు, ప్రకటనలకు వాడే కంటెంట్ నకు ముందస్తు అనుమతి (ప్రీ సర్టిఫికేషన్) కోసం వచ్చిన ధరఖాస్తులను ఎంసిఎంసి కమిటీ పరిశీలించి ఎంసిసి ఉల్లంఘనలు లేకుండా ఉంటే 48 గంటల లోపల జిల్లా ఎన్నికల అధికారి ఆమోదంతో అనుమతులు ఇవ్వడం జరుగుతోందని వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజినల్ పి.ఆర్.ఓ. ఈశ్వరమ్మ, ఐ అండ్ పిఆర్ సిబ్బంది, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సిబ్బంది ఉన్నారు.

నెల్లటూరు సచివాలయ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మురళి అన్న గెలుపుకు కృషి చేస్తాం సచివాలయ వాలంటీర్లు

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి అక్కసుతో వాలంటీర్లను తొలగించమని వారికి సంబంధించిన వారితో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ ఫిర్యాదుకు స్పందించిన ఎన్నికల కమిషన్ సంక్షేమ పథకాలు వాలంటీర్లు అందించ కూడదని ఆదేశాలు జారీ చేశారు. మాకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లటూరు సచివాలయ పరిధిలో వైసిపి నాయకుడు దయాకర్ యాదవ్, సాయి యాదవ్ సహకారంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ గెలువు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

తడలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర తడ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు 74 వ పుట్టినరోజు వేడుకలను తడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారము తడ లో ఘనంగా జరుపుకున్నారు . చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకల సందర్భంగా తడ బజారు సెంటర్లో శివ మెడికల్ షాపు ఆవరణంలో తడ మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మురళీ రెడ్డి ఆధ్వర్యం లో భారీ కేకును కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మన పలని ,బొమ్మన ఏకాంబరం, సెల్వం , టీ కే శ్రీనివాసన్, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రవి ,నీలకంఠం, రామకృష్ణ, సుందర్ రావు, భాస్కర్ , దేశప్పన్,జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు

విశాలాంధ్ర - వెంకటగిరి: గౌరవనీలైన జడ్జి అనూష ఈరోజు అనగా శనివారం వ తేదీన బొగ్గుల మిట్ట, వెంకటగిరి నందు న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. చట్టాలు సంబందించి ప్రజలకు వివరించారు. మహిళా కు దిశ చట్టం,498 ఐపీసీ, ఉచితంగా లాయర్ ను పెట్టి కేసు లు వాటి గురించి వివరించారు. ఈ సదస్సులొ లాయర్లు రామ్ ప్రసాద్,. రాజేష్,. అనుపమ, స్వప్న, ప్రజలు పాల్గున్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

- అంబేద్కర్ ధర్మ పోరాట సమితి

విశాలాంధ్ర - నాయుడుపేట : అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూపిలి నాగరాజు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, ఉద్యోగాలు ఇప్పిస్తానని స్థానిక యువకులను మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలని కోరారు.నాయుడుపేట కేంద్రంగా నివాసం ఉంటూ యువతి యువకులకు మాయమాటలతో వలలో వేసుకుని శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన కేంద్రంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని 60 లక్షలు రూపాయలు వసూలు చేసి ఉడయించిన సుంకర అభినయరెడ్డి, అద్దంకి జ్యోతి దంపతులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మోసగాళ్లకు బారిన నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, అనకవోలు, కోట తదితర ప్రాంతాలకు చెందిన యువతి యువకులు పడ్డారని అన్నారు. స్థానిక యువకులను వీరు లక్ష్యంగా చేసుకుని వల విసురుతున్నారని తెలిపారు. వీరి వలలో చిక్కుకొని లక్షల రూపాయలు దార పోసి స్థానిక యువకులు లబోదిబోమంటున్నారు అని అన్నారు.ఇదే విషయమై నాయుడుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని నాగరాజు ఆరోపించారు. నాయుడుపేట పోలీసులు వెంటనే స్పందించి అభినయరెడ్డి, జ్యోతి దంపతులను అదుపులోకి తీసుకుని, నిజానిజాలను విచారించి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి

- వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : శాసనసభ్యుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపా లిటిన్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన గూడూ రు నియోజక వర్గ ప్రవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో గూడూరు నియోజ కవర్గ ప్రవేటు విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరయ్యారు. మేరిగ మురళీధర్ తో పాటు పలువురు నాయకులను వివిధ ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. మీ అందరినీ అడుగుతున్నా ఒక్క అవకాశం కల్పించడం అన్నీ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నా దగ్గర వేల కోట్లు లేవు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. మీ అందరి ముందు ధైర్యంగా చెబుతున్నా, నేను అవినీతి పరుడిని, అవకాశ వాదిని కాదన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. సీఎం జగన్మో హన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి, నాగులు, మహేంద్ర, సురేష్ రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, బాలక్రిష్ణంరాజు, చంద్ర, దశరధరామి రెడ్డి, రూపవతి, నవకోటి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమం తిరుపతిలోని కేంద్రీయ విద్యాలయం 1 నందు ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి బాలాజీ మాట్లాడుతూ అపజయాలను విజయ సోపానాలుగా మలుచుకుని లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు. స్టేట్ అబ్జర్వర్ అపర్ణ గారు మాట్లాడుతూ.. గుజరాత్ లోని వాద్ నగర్ లో జరిగే జాతీయస్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమానికి ఎంపిక కావడానికి కావలసిన విధివిధానాలను తెలియజేశారు. కేంద్రీయ విద్యాలయంలో రాష్ట్ర పాఠశాలల అనుసంధానం చేయబడి కార్యక్రమాలను నిర్వహించ చదం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. భారతదేశం యొక్క సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వాన్ని ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశం యొక్క సమగ్రతకు పాటుపడాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు మరియు టీచర్లు పాల్గొన్నారు. వివిధ దశలలో విద్యార్థులను స్క్రీనింగ్ చేసి జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది. వీరిని గుజరాత్ లోని వ్యాద్ నగర్ పాఠశాలకు అనుభవ పూర్వక అభ్యసన కార్యక్రమం నిమిత్తం, అక్కడి అమలవుతున్న వినూత్న కార్యక్రమాలు పరిశీలించుటకు గాను పంపించడం జరుగుతుంది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన యువకిరణ్ నాయక్ మరియు కేంద్రీయ విద్యాలయం వన్ కి చెందిన కుమారి అక్షయ గుజరాత్ కి ఎంపిక అయిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్ర 'మంలో అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ . మధు డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్ హెడ్మాస్టర్ జనార్ధన్ రెడ్డి మరియు కేంద్రీయ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద స్వాగతం

విశాలాంధ్ర -చిల్లకూరు: గూడూరు నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడుకు మాజీ శాసనసభ్యులు మరియు గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఘనస్వాగతంపలికారు. తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు వెంట ఉన్నారు.

మహిళా సదస్సుకు తెలుగు మహిళలు

విశాలాంధ్ర- చిల్లకూరు: మండలం రిధిలోని మహిళలు భారీగా గూడూరులోని చంద్రబాబు మహిళా సదస్సుకు తరలివెళ్లారు. రాష్ట్ర మహిళా నాయకులు గుండాల లీలావతి ఆధ్వర్యంలో, గూడూరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి దాసరి లీలావతి నాయకత్వంలో భారీ జనసమీకరణ జరిగింది. మహిళా నేత నేలటూరు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

బల్లవోలు ప్రచారంలో పేర్నాటి

విశాలాంధ్ర -చిల్లకూరు: బల్లవోలు గ్రామంలో జరిగిన గూడూరు వైఎస్సార్ కాంగ్రెస్ యంయల్ ఏ అభ్యర్థి మేరిగమురళి ప్రచారంలో వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు పేర్నాటి శ్యాంప్రసాదరెడ్డి పాల్గొ న్నారు. బల్లవోలు చిన్నబ్బాయి చంద్రారెడ్డి, మారంరెడ్డి అమరనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగేంద్ర కుటుంబంకు భరోస

ఎన్ఆర్ఐ ఫ్లెమింగో సొసైటీ మిత్ర బృందం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఇటీవల తీవ్ర అనారోగ్యం తో అస్వస్థత కు గురైన సూళ్లూరుపేట గవండ్ల వీధికి చెందిన నాగేంద్ర కుటుంబం కు మేమున్నాం అంటూ ఫ్లెమింగో ఎన్ ఆర్ ఐ సొసైటీ సభ్యులు బాసటగా నిలిచారు.సదరు సంస్థ సభ్యులు అందరూ కలిసి శనివారం యన్.ఆర్.ఐ ఫ్లెమింగో సొసైటీ తరపున సభ్యుల దాతృత్వంతో రూ 50,000 ,మరియు బెజవాడ .ధనంజయ ఏక మొత్తం గాను. 50,000 లు , శ్రీ సతీష్ రూ 10,000 ,శ్రీ కులశేఖర్ రూ 10,000 మొత్తం కలిపి రూ 1,20,000 ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ను ఆ కుటుంబం కు అందించి ఆ కుటుంబం కు భరోసా ఇచ్చారు," మానవ సేవ యే మాధవ సేవ అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం చాటారు.ఆ కుటుంబం కు జరిగిన లోటు భర్తీ చేయలేనిది అని ఐతే తమ వంతు గా చిరు భరోసా ఇస్తూ ఈ సాయం అందిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమము ను సంచి.సుకుమార్ ఎన్. ఆర్. ఐ,.ధనంజయ ఎన్.ఆర్. ఐ గారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ,శ్రీ బాలు ట్రెజర ర్ ఎన్ ఆర్ ఐ సొసైటి శ్రీ గంగాధర్,శ్రీ బాబు, ఎన్. ఆర్. ఐ సొసైటి సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించారు.విదేశాలలో ఉంటూ మాత్రు దేశ ప్రీతి ఉన్న ఊరి మమకారం తో తమ పట్లఆదరణ అందించిన ప్రతి ఒక్కరికీ బాధిత కుటుంబ సభ్యులు తమ ధన్య వాదాలు తెలిపారు.

కేసీ పేట సర్పంచ్ పిపాసికి..

తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పరామర్శ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం కేసీ పేట సర్పంచ్ పిపాసిని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. శనివారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సర్పంచ్ నివాసానికి చేసుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన సర్పంచ్ పిపాసిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. మేమంతా ఉన్నామంటూ ధైర్యం చెప్పారు.

చంద్రబాబుకు జన్మదినశుభాకాంక్షలు

విశాలాంధ్ర-చిల్లకూరు: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడుకు జన్మదినసందర్భంగా పుట్టినరోజుశు భాకాంక్షలు బల్లవోలు ఉపసర్పంచ్ దువ్వూరు వినయ కుమార్ రెడ్డి, శనివారం గూడూరు పర్యటనకు విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద తెలిపారు.

చంద్రగిరిలో వైఎస్సార్ సీపీకి భారీ షాక్..

- టీడీపీలోకి వీరపల్లి గణపతి నాయుడు..?

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలో అధికార వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.ఏళ్ల తరబడి ఆ పార్టీలో కీలకంగా ఉన్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత,తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి పద్మావతిపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్,తిరుపతి రూరల్ సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు వీరపల్లి గణపతి నాయుడు వైఎస్సార్ సీపీ ప్రాథమిక సభ్యత్వానికి శనివారం రాజీనామా చేసినట్లు సోషియల్ మీడియా ద్వారా తెలిపారు. విలువల కోసం,ఆత్మ గౌరవం కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.శనివారం విజయవాడలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిసినట్లు విశ్వసనీయ సమాచారం.

కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాలు

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేటమున్సిపాలిటీ పరిధిలోని భూపయ్య కాలనీ, బి ఏం ఆర్ నగర్, గరిడి వీధి సచివాలయాలకు సంబంధించిన 17 మంది వాలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను శనివారం వారు మునిసిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డికి అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.

తొణుకుమాలలో మేరిగ

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేరిగ మురళీధర్ మూడవరోజు మండలపరిధిలోని కలవకొండ, తిక్కవరం మరియు చేడిమాల పంచాయతీలకు చెందిన గ్రామాలలో ఫ్యాన్ గుర్తుకు మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు వేసి గూడూరుయంయల్ ఏ గా తనను , తిరుపతి యంపీగా గురుమూర్తిని గెలిపించాలని శనివారం ఓటర్లకు పిలుపు నిచ్చారు.

జనాభిమానమే జగన్‌కు శ్రీరామరక్ష

విశాలాంధ్ర - బుచ్చి నాయుడుకండ్రిగ :- వైయస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు ప్రజా సంక్షేమానికి, ప్రజల ఆకర్షణగా నిలుస్తాయని, ప్రతీ కుటుంబం వైయస్సార్ కుటుంబంలో భాగస్వాములను కావాలయ్యారని సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి నూకతోట రాజేష్ అన్నారు, మండలంలో వేదాల శ్రీనివాసపురం, ఆర్ అనంతపురం, గోవిందప్ప నాయుడు కండ్రిగ, పూసలపల్లి, కాటూరు గ్రామాల్లో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి నూకతోట రాజేష్ కుప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండుటెండలోను భారీగా జనాలు తరలివచ్చారు. దారిపొడవునా నూక తోట రాజేష్ కు పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు, గోవిందప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో ఆంజనేయ విగ్రహానికి వైయస్సార్ అభిమాని సుమారు 101 కొబ్బరి కాయలు మొక్కు చెల్లించుకున్నారు. ఎంపీటీసీ బత్తల పుట్టయ్య 'జగనన్నే మళ్లీ రావాలి, మాకు జగనన్నే కావాలి' అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆరణి విద్యానాథరెడ్డి, సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్,వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి,అజయ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, కాటూరు ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచి గేడితొట్టి గురవయ్య, నిరంజన్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బైక్ ను ఢీకొన్న లారీ

మహిళ మృతి

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం నాయుడు పేట నుండి శ్రీకాళహస్తి వైపు వెళుతున్న బైక్ ను వెనుక నే వస్తున్నా లారీ ఢీకొనటతో లారీ ముందు చక్రాల క్రిందపడి మహిళ మృతి. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ సంఘటనా స్థలం హుటాహుటిన చేరుకుని గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు,వివరాల్లోకి వెళ్తగా నాయుడుపేట మండలం జువ్వలపాలెం గ్రామానికి చెందిన సుందర్ రామయ్య శ్రీకాళహస్తి దేవాలయములో ఉద్యోగం చేస్తూ, ఆర్టీసీ కండక్టర్ గా పని చేస్తున్న తన భార్య ముని కుమారి తో కలిసి ద్విచక్ర వాహనంపై శ్రీకాళహస్తి వైపు వెళుతున్న సమయంలో చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద వెనుకనే వస్తున్న లిక్విడ్ కార్బన్డయాక్సైడ్ లారీ ఢీకొనడుతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినది, గాయాలు పాలైన సుందర్ రామయ్యను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు, మృతి చెందిన ముని కుమారికి కుమార్తె భాగ్యశ్రీ కుమారుడు త నూష్ అను ఇద్దరు పిల్లలు ఉన్నారు, పెళ్లకూరు మండల ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతి అభివృద్ధికి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం...బిజేపి...జనసేన కూటమికి ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రజలను కోరారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అక్రమాలకు కేంద్రంగా మారిందని ఆయన ఆరోపించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం 21,22 డివిజనల్లలో సాయంత్రం 19,20 డివిజన్ల లో టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ సూరా సుధాకర్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. స్థానికులు తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఎస్వీ నగర్ లో ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి కార్యకర్తలు...నాయకులకు తినిపించారు. చంద్రబాబు నాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఆధ్యాత్మిక నగరంగానే కాకుండా చదవుల నగరంగా ఉన్న తిరుపతిని ఉపాధి కల్పనా కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తండ్రీ కొడుకులైన భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలు సొంత ఆస్తులను పెంచుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరులో న్యాయం వైపు ఉన్న ఎన్డీఏ కూటమి ని గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయడంతోపాటు పార్లమెంటకు బిజేపి ఎన్నికల గుర్తైన కమలంపై ఓటు వేసి వరప్రసాద్ గారిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కోడూరు బాలసుబ్రమణ్యం, ఆర్సీ మునికృష్ణ, చినబాబు, పాటకం వెంకటేష్, మహేష్ యాదవ్, బిజేపి నాయకులు భానుప్రకాష్ రెడ్డి, అజయ్ కుమార్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్, జనసేన నాయకులు లక్ష్మీపతి రాయల్, ఆకేపాటి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఎంజీఎం స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థిని, విద్యార్థులు డ్యాన్సులు, ఫాన్సీ డ్రస్సులతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు వారి పిల్లలు విద్యా విధానం గురించి గొప్పగా మాట్లాడారు. అదేవిధంగా ఎంజీఎం స్కూల్ నందు ఇటు చదువులతో పాటు యాక్టివిటీస్ కూడా బాగా చేపిస్తున్నారని ఈ సందర్భంగా పేరెంట్స్ తెలియజేశారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు చదువులతో పాటు యాక్టివిటీస్ కూడా చాలా అవసరమని, ఈ యాక్టివిటీస్ ద్వారా మేధా సంపత్తి పెరిగి తద్వారా శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్‌తోపాటు స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర –పలమనేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి 74వ జన్మదిన వేడుకలు శనివారం పలమనేరులో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు కేక్ కట్ చేసి ఆయన నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు బాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుట్టి, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, మదన్, చిన్నీ, మాబాషా, అమరనాథ రెడ్డి,రవి, శీను, సుబ్బు, ప్రమీలమ్మ, పర్వీన్ మరియు పెద్దపంజాణి మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిక

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ మేరకు సత్యవేడు నియోజక వర్గంలో జరిగిన కార్యక్రమానికి ఆయన విచ్చేసిన సందర్భంలో హెలిప్యాడ్ వద్ద మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాని మండలం మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, పలమనేరు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ కిరణ్ కుమార్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మరియు మాజీ కౌన్సిలర్ ఏకే మూర్తి , మాజీ ఏఎంసీ డైరెక్టర్ మరియు. ఎస్.కే.ఎఫ్. మండి యజమాని ఫిరోజ్ లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ కృష్ణమూర్తి గౌడ్ ఉన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తాం

సత్యవేడు రోడ్‌షోలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర– సత్యవేడు: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.ప్రజాగళంలో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడుకు విచ్చేసిన ఆయన సత్యవేడు స్థానిక క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అండ్కో ఆకాశమే హద్దుగా దోపిడీకి పాల్పడిందని,ఒక బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చి మరొకటి సంపదను ఇంటికి తెచ్చుకున్నాడని ఘాటుగా విమర్శించారు.నా బిసి నా ఎస్సీ,ఎస్టీ లంటూ ప్రగల్భాలు కలిపే ఈ సైకో ముఖ్యమంత్రి దళితులను అనగ తొక్కే విధంగా రాక్షస పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. పుంగనూరు పుడింగి పెద్దిరెడ్డికి సత్యవేడులో పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు. ఇక్కడ ఇసుక గ్రావెల్ను దోచుకున్న పెద్దిరెడ్డిని ప్రశ్నించినందుకే ఎమ్మెల్యే ఆదిమూలను నీకు ఎమ్మెల్యే టికెట్ లేదు ఎంపీకి పొమ్మని చెప్పారని విమర్శించారు. ప్రపంచంలో తెలుగుజాతి నంబర్‌వన్‌గా ఉండాలన్నదే నా కోరిక అన్న చంద్రబాబు,ఏపీని పేదరికం లేని రాష్ట్రంగా చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు.అందరిని మోసం చేసి ఒక్కడే ఉండాలనుకునే వ్యక్తి జగన్ అని, రాష్ట్రంలో జగన్ పాలనలో ఎక్కడి చూసినా కుంభకోణాలే అని మండిపడ్డారు.రాష్ట్రంలో సున్నా పేదరికం చేయడమే తన జీవిత ఆశయం అన్న చంద్రబాబు,సృష్టించిన సంపద పేదవారికి ఇవ్వకుండా దోచుకుంటున్నారని విమర్శించారు.ప్రజల గుండెల్లో స్థానమే నా ఆశయం మహిళల్లో చాలా చైతన్యం ఉందన్న చంద్రబాబు, మ్నొదటిసారి ఆడపిల్లలను చదివించాలని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆడపిల్లలను చదివిస్తే ఆర్థికాభివృద్ధి సాధిస్తారని, తెలుగుజాతి నెంబర్‌వన్‌గా నిలపాలన్నది తన లక్ష్యం అని పేర్కొన్నారు. సత్యవేడుకు సమీపంలోనే నేషనల్ హైవే, శ్రీసిటీ ఉంది,ఇది పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం.ప్రత్యేక ప్రణాళికతో సత్యవేడు, వరదయ్యపాళెం ప్రాంతాలను ఆదునిక నగరాలకు ధీటుగా తీర్చిదిద్దుతానన్నారు. సత్యవేడును జిల్లాలోనే నెంబర్ వన్గా' అభివృద్ధి చేస్తా.ఆ బాధ్యత నాదీ అని టీడీపీ అధినేత చంద్రబాబు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.సత్యవేడు, వరదయ్యపాళెం పంచాయతీలను నగర పంచాయతీలు ఏర్పాటు చేసి ఆధునిక నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తానంటూ ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బకు చిన్నారి మృతి

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలంలోని పాప సముద్రం పంచాయతీ అడవి చేను గ్రామానికి చెందిన భూపాల్ కుమార్తె తనూజ(7) వడదెబ్బతో మృతి చెందినట్లు సమాచారం. వివరాల మేరకు అడవి చేను స్థానిక ఎంపీపీ పాఠశాలలో తనుజ రెండో తరగతి చదువుతోంది శుక్రవారం మధ్యాహ్నం పైన కొంతసేపు ఎండలో ఆడుకుని ఇంటికి వచ్చిన కొద్దిసేపు లో కళ్ళు తిరిగి పడిపోవడంతో వారి తల్లిదండ్రులు పాపను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.

సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ రావాలి: పావనీ గౌడ

విశాలాంధ్ర – వి.కోట: రాష్ట్రంలో సంక్షేమ పథ కాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి గెలవాలని స్థానిక ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి వెంకటేగౌడ భార్య పావనీ గౌడ అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శనివారం పావనీ గౌడ మండలంలోని ఎస్ బండపల్ల పంచాయతీ లో ఇంటింటికీ తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటేసి తన భర్త ను గెలిపించాలని కోరారు. ఎస్. బండపల్లి పంచాయతీ పరిధిలోని ఆరిమాకు లపల్లి, బెల్లకుంట, పెసులుదొడ్డి, గంగేపల్లి, ఎస్. బండపల్లి, కొత్తకోట, రాగిసముద్రం, ఆకులదొడ్డి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో పెసలుదొడ్డి గ్రామానికి చెందిన తేదేపా చెందిన పరందామ గౌడు, నటరాజ్ గౌడు, సుబ్రహ్మణ్యం గౌడు, బాబు గౌడు తదితరులు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో, ఎమ్మెల్యే వెంకటేగౌడ పెసలుదొడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధి ని గుర్తించి ఎమ్మెల్యే వెంకటేగౌడ భార్య పావనీగౌడ సమక్షంలో వైకాపా కండువా కప్పుకొని వైఎస్సార్ పార్టీ లోకి చేరారు. కార్యక్రమంలో ఎంపీపి యువరాజ్, కన్వీనర్ బాలగురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – పాకాల : టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను శనివారం పాకాల మండలంలో ఘనంగా నిర్వహించారు . చంద్రబాబు నాయుడు 74 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు భారీ ఏర్పాటు చేసి కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడదాం....పది మందికి ఉపయోగపడదాం

మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర –బాలాయపల్లి : నాయకులు, కార్యకర్తలు కష్టపడి వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పది మందికి ఉపయోగపడదామని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బాలాయపల్లి, యాచవరం, రామా పూరం గ్రామంలో విస్తృత పర్యటన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మీకు అందాలన్నా.. మీరు కష్టపడి పనిచేయాలన్నారు.రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించామన్నారు. ఈ కార్యక్ర మంలో ,వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, మాజీ ఏ యం సి వెందోటి మధుసూదన్ రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కాటూరు తులసి రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీంద్రారెడ్డి,సర్వేపల్లి సురేష్ కరణం శ్రీనివాసులు, తాళ్లూరు. ప్రసాద్ చౌదరి(సినీ నిర్మాత)మల్లెల వెంకటేశ్వర్లు నాయుడు, గోపాల్ యాదవ్, పల్లంటి . రాంబాబు నాయుడు,దుర్గా ముని వెంకటేశ్వర్లు నాయుడు,మాజీ ఎంపీటీసీ శంకరయ్య నాయు డు,సర్పంచ్ వెంకటసుబ్బయ్య,ప్రసాద్ చౌదరి,మాజీ వైస్ ఎంపీపీ రావి రమేష్ చౌదరి, గుర్రం రామ్మూర్తి, రంగనాథం,హస్తకావేరి గురుస్వామి, షేక్ హస్సన్, మద్దూరు వెంకటేశ్వర్లు ,ముంగర నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ అండతో కాల్వను కూల్చారు

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని కళ్యాణ పురం గ్రామపంచా యతీకి చెందిన పద్మావతి నగర్ చెరువుకు సంబంధించిన కాల్వను రియల్ ఎస్టేట్ వ్యాపారి పంచాయతీ రెవెన్యూ అధికారుల్లో విఆర్ఓ హస్తం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున నగదు ముట్టిందని స్థానికులు గట్టిగా ఆరోపణ వినిపిస్తున్నాయి ఎన్నడూ లేని విధంగా ఈ రోజుల్లో అందులో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఇవన్నీ పక్కనపెట్టి ప్రభుత్వ కాల్వలను వంకను వాగులు కాపాడాల్సిన రెవిన్యూ విఆర్ఓ రియల్ ఎస్టేట్ కి వారు అమ్ముడుపోతున్నారు దీనిపై జిల్లా ఎన్నికల కమిషనర్ సంబంధించిన శాఖ అధికారులు క్షుణ్ణంగా రికార్డులు పరిశీలించి జెసిపితో ఆ కాలవను పూడ్చివేత మరమ్మతులు చేపట్టి కళ్యాణపురం చెరువు నుండి ఎరుకబట్టి చెరువు వరకు కాలువను పారుదలుగా చేయాలని స్థానికులు చిన్న సన్న కార్ రైతులు రైతన్నలు కోరుతున్నారు లేనిపక్షంలో జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ముస్లిములకు విద్య, రాజకీయాల్లో

అవకాశాలను చంద్రబాబు కల్పించారు

- చంద్రబాబు జన్మదిన వేడుకల్లో నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. జన్మదిన వేడుకల ను తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పి. ఈ. ఎస్ మెడికల్ కాలేజీ లో కేక్ కట్ చేశారు, ఒకరికొకరు స్వీట్లు పంచి పెట్టుకున్నారు . నారా భువనేశ్వరి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామగుట్టపల్లి గ్రామస్తులు, కార్యకర్తలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతిబింబిస్తూ వినూత్నంగా ఏర్పాటు చేసిన 74కేజీల భారీ కేక్ ను నారా భువనేశ్వరి కట్ చేశారు. ముస్లిం మహిళల సమావేశం లో నారా భువనేశ్వరి పాల్గొని వారితో మరలాడుతూ నేను ఇక్కడికి మీలో ఒకరిలా, మీ సోదరిగా, మీ తల్లిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యాను. నందమూరి తారకరామారావు మతసామరస్యం కోసం చాలా పోరాడారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా చంద్రబాబు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ముస్లిములకు విద్య, రాజకీయాల్లో అనేక అవకాశాలను చంద్రబాబు కల్పించారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాలకు చెందిన ప్రజలకు మేలు చేసిన నాయకుడు చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా నంద్యాలలో అరెస్టు చేసింది. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఫస్ట్, కుటుంబ సభ్యులు నెక్స్ట్ అని అన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేసినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 203మంది కార్యకర్తలు మనస్తాపానికి గురై మృతిచెందారు. నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేపట్టకముందు ప్రజాక్షేత్రంలో ఎలా తిరగాలి అని ఆలోచించాను. కానీ చంద్రబాబు, లోకేష్ ను ఎలా నా పార్టీ బిడ్డలు కాపాడుకుంటున్నారో నన్ను కూడా కాపాడుకుంటారనే నమ్మకంతో నిజం గెలవాలి కార్యక్రమాన్ని ప్రారంభించాను. రాష్ట్రవ్యాప్తంగా 9080 కిలోమీటర్లు ప్రయాణం చేసిన నాకు అడుగడుగునా పార్టీ బిడ్డలు, అభిమానులు నన్ను కాపాడుకున్నారు. నాకు రక్షణ గోడగా నిలిచారు. రాష్ట్ర ప్రజల్లో మీలో ఒకరిలా ఓ పార్టీ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. నంద్యాలలో షేక్ అబ్దుల్ సలాం కుటుంబాన్ని వైసీపీ నేతలు వేధించడంలో రైలు కింద పడి చనిపోయారు. పలమనేరులో మిస్బ అనే విద్యార్థిని చదువులో వైసీపీ నేత కుమార్తె కంటే ముందుకు వెళుతుందని మిస్బను వైసీపీ నేతలు వేధించడం వల్ల ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. రంజాన్ పండుగ కాలంలో నందికొట్కూరులో ఓ ముస్లిం సోదరి ప్రార్థన చేసుకుని వచ్చే సమయంలో వైసీపీ నాయకుడు ఆ మహిళ బూరా?ను తీసి వేధించాడు. ఇదేంటని నిలదీసిన సదరు ముస్లిం మహిళ కుమారుడు వైసీపీ నేతను ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టాడు. వైసీపీ నేతలకు మహిళలు అంటే ఏ మాత్రం గౌరవం లేదు. వైసీపీ ప్రభుత్వం మైనారిటీ మహిళలకు 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేసింది. చంద్రబాబు గతంలో అమలు చేసిన పథకాలను అమలు చేస్తామని, సాయాన్ని మరింత పెంచుతామని చెప్పి ఆ పథకాలను నిలిపేసింది. మైనారిటీ పిల్లలకు ఉర్దూ పాఠశాలల్లో విద్యాబోధన చేసేందుకు టీచర్లను కూడా వైసీపీ ప్రభుత్వం నియమించడం లేదు. దాదాపు 80శాతం భూములను వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ ప్రభుత్వం కబ్జా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 40వేల ఎకరాలను వైసీపీ ప్రభుత్వం ఆక్రమించింది. వైసీపీ నేతలు శ్మశాన స్థలాలను కూడా వదలకుండా ఆక్రమిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం పేదలకు టిడ్కో ఇళ్లను నిర్మిస్తే...ఆ ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా తమకు కావాల్సినవారికి ఇచ్చి మోసం చేసింది అని, మైనారిటీల్లో షరీఫ్, జాన్ బాషాలను చట్టసభల్లో ఉన్నత స్థానాలకు తెలుగుదేశం ప్రభుత్వం పంపించిందన్నారు. ముస్లిం మైనారిటీలకు చంద్రబాబు పెద్దపీట వేయడంలో ముందుంటారు. టీడీపీ పాలనలో ముస్లిములకు రూ.140కోట్లతో రంజాన్ తోఫాను అందించింది. రూ.200కోట్లతో 30వేల మంది ముస్లిం యువతులకు పెళ్లి కానుక అందించారన్నారు. అనంతరం పార్టీ క్యాడర్ ముఖాముఖిలో పాల్గొని ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని వారికి పిలుపునిచ్చారు. నారా చంద్రబాబు జన్మదిన వేడుకలతో పాటు వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధిక సంఖ్యలో తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారించండి

- జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశంలో జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వేసుకునిదృష్టిలో ఉంచుకొని జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే స్పందించి పరిష్కారానికి యుద్ధ ప్రాతిప దికన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల అడుగంటి పోవ దంతో పరిస్థితి కృష్ణంగా మారిందని ఈ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడ నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదన్నారు. మరోవక్క జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వేసవి నేపథ్యంలో వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలను వృద్ధులు చంటి బిడ్డలు సంరక్షణ కోసం వైద్య సిబ్బంది చొరవ చూపాలన్నారు. ఈ సమావేశాల్లో జడ్పీ సీఈవో గ్లోరియా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలని చెప్పారు.ఈ సమావేశాల్లోజడ్పీ వైస్ చైర్మన్లు ధనుంజయ రెడ్డి రమ్య మహిళా శిశు సంక్షేమ శాఖ కమిటీ చైర్మన్ భారతి పలువురు జడ్పిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపిని ఓడించండి

మేడేని జయప్రదం చేయండి : ఏఐటియుసి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరిలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి పట్టణ నాయకులు బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ భారత దేశంలో కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత మోడీ నాయకత్వంలో ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కరిం చకుండా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చు దానికి వ్యతిరేకంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చినందుకు వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయదాన్ని వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు సమ్మెలో నిర్వహించడం జరిగింది. అయినా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీరు మార్చుకోలేదు అందుకే రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని బీజేపీతో అంటగాగుతున్న ప్రాంతీ య పార్టీలను కూడా ఓడించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈరోజు రాష్ట్రంలో రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు ఈరోజు బీజేపీకి దాసోహం అంటున్నాయి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న హామీలను నెరవేర్చకపోయినా వీళ్ళు సొంత అజెండా కోసం బిజెపితో అంటగాగుతున్న రెండు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు అందులో భాగంగానే మే ఒకటో తారీఖున జరిగిన సందర్భంగా కార్మిక వర్గం అంత ఏకతాటిపైకి రావాలని కార్మిక హక్కుల కోసం రవాణా రంగాన్ని పరుస్తున్న నాశనం చేస్తున్న బిజెపి వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి విజయ్ కుమార్ ఏ ఐ టి యు సి అనుబంధ సంఘాల నాయకులు మురళి రాజేంద్ర భాష శేఖర్ చందామరై ఉష శ్యామలప్రకాష్‌హరిసుబ్రహ్మణ్యం బుజ్జి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు

- రక్తదాన శిబిరానికి తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ల

విశాలాంధ్ర– సూళ్లూరుపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను సూళ్లూరుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసి ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తమ నాయకులు చంద్రబాబు నాయుడు సీఎం అవడం ఖాయమని చంద్రబాబు నాయుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, అలాగే ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్త దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చిట్టేటి పెరుమాలు, బట్ట సుబ్రహ్మణ్యం, చెంగయ్య, ఎన్. ముని రాజా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రోజు వేతనం 300 రూపాయలు

పెరిగిన కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

- డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. వి. శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఉపాధి హామీ కింద రోజు కూలి వేతనం 300 రూపాయలకు పెరిగిందని, దీనిని ప్రతి కూలి సద్వినియోగం చేసుకోవాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. వి. శ్రీనివాస ప్రసాద్ కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలంలోని కందాడు పంచాయతీలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్ల పూడిక తీత పనులను డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. వి. శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్ర మవుతున్నందు వల్లన ఉదయం 5.30 గంటలకు పని మొదలు పెట్టి కొలతలు ప్రకారం పని చేసి 10.00 గంటలకు కల్లా పని విడిచి పెట్టాలని, పని వద్ద త్రాగు నీరు, నీడ, గ్రామంలోని ఏ ఎన్ యం సహకారంతో ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం పాండ్లు తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కందాడు పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేస్తున్న పండ్ల తోటలను తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతూ వేసవిలో నీటి తడులు క్రమం తప్పకుండ పండ్ల తోటలకు అందివ్వాలని సూచించారు. రైతులకు ఇస్తున్న పండ్ల, పూల తోటల వివరాలు తెలియజేస్తూ నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకనకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుందని, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యాక్రమాధికారి అవిలాల దేవరి, సీడీసీఎల్ ఆర్పి చంద్రశేఖర్ రాజు, జూనియర్ ఇంజనీర్ పాంఛాడ బాలాజి రావ్, టెక్నికల్ అసిస్టెంట్ పట్టాభి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మునెయ్య, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఐఎన్‌టిఎస్‌ఓ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టణంలోని జయరాంరావు వీధిలో గల శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఓ ఎగ్జామినేషన్‌లో (సెకండ్ లెవల్) 380 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా, అందులో 363 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో రాష్ట్ర స్థాయి ర్యాంకులలో బి.అక్షయ్‌కు మొదటి బహుమతి, డి.చెరిల్ లెస్సీ, ఎ.మిథుల్‌కు ద్వితీయ బహుమతులు, కె.నిఖితాశ్రీకి తృతీయ బహుమతులు లభించాయి. ప్రోత్సాహక బహుమతులు 118 మందికి వచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఎజిఎం జి.సురేష్ విచ్చేసి పిల్లలకు పోటీ పరీక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు అతిథిగా పాల్గొని 363 మంది పిల్లలకు బహుమతులు రావడం అనేది చాలా అద్భుతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.సుధాకర్, డీన్ టి.వెంకటేశు లు, ఎట శివకృష్ణరాజు, ప్రైమరీ ఇన్‌ఛార్జి యు.మాధవిలత, ప్రైమరీ ఇన్‌ఛార్జి వి.గౌరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొని బహుమతులు అందించారు.